నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 19 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# పాఠశాలలో " నలుగురు విద్యార్థులు "..?

- పాఠశాలలో మూడు తరగతుల వరకు నిర్వహణ
- మూడు తరగతులలో ఉండాల్సిన విద్యార్థులు 30 నుండి 40 మంది
- విద్యను అభ్యసిస్తున్నది కేవలం ఏడు మంది విద్యార్థులే..
- పాఠశాలకు ఏకోపాధ్యాయులు


ఖాళీగా ఉన్న పాఠశాలలో ఉన్న ముగ్గురు విద్యార్థులు

**పెద్దకడుబూరు ,మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరుమండల పరిధిలోని మజిరా గ్రామమైన బాపురం గ్రామంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి వరకు విద్యను అభ్యసిం చడానికి తరగతులు ఉన్నాయి.పాఠశాలలో మూడు తరగతులలో విద్యను మిగతా 7లో

# "నక్షా" తో భూములకు శాశ్వత రక్ష

- ఎమ్మెల్యే గౌరు చరిత, కమీషనర్ ఎస్.రవీంద్రబాబు
- పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు ఎంపిక కావడం పై హర్షం
- నాలుగు ప్రభుత్వ శాఖలు సంయుక్త కార్యక్రమం
- ప్రభుత్వం వద్ద పక్కా లెక్కలు.. వివాదాలకు ఆక్రమణలకు స్వస్తి

7లో



నక్షా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే,కమిషనర్ తదితరులు

### పర్యావరణ పరిరక్షణకు ఆటంకం కలుగకుండా

# గోల్డ్ మైనింగ్ పనులు చేపట్టాలి

- పత్తికొండ ఆర్‌డిఓ భరత్ నాయక్

**తుగ్గలి,మేజర్‌న్యూస్:**మండలంలో జొన్నగిరి సమీపంలో జియో మైసూర్ సర్వీస్(ఇండియా) ప్రై.లి వారు నిర్వహిస్తున్న జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టుకు పర్యావరణ పరిరక్షణ అనుమతులు ఇచ్చేందుకు మంగళవారం జొన్నగిరి సమీపంలోని ధ్వన వద్ద ఏపి కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు వారు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమం పత్తికొండ ఆర్డీఓ డాక్టర్ భరత్‌నాయక్ మిగతా 7లో



మాట్లాడుతున్న ఆర్డీఓ భరత్ నాయక్

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి

- రాష్ట్ర మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం
- బ్రహ్మోత్సవాల రోజుల్లో టోల్‌టేట్ రద్దు
- స్వామి వారి దర్శనానికి స్థానికులు సహకరించాలి

6లో



## గండ్లేరు రిజర్వాయర్ లో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



రిజర్వాయర్లో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గండ్లేరు రిజర్వాయర్ లో చెంచు గిరిజన మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళవారం రిజర్వాయర్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు వైసిపి నాయకుల జేబులు నింపుకోవడం, ఏదైనా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టడం తప్ప ఏ రోజైనా చెంచుల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు గతంలో తాను పర్యటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చెంచులకు కావలసినటువంటి సదుపాయాలన్నంటిని ఇవ్వడం జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు మన ప్రభుత్వం రావడం కేంద్రంతో మాట్లాడి చెంచులకు సబ్సిడీ అలాగే చేపలు పట్టుకునే వారికి సబ్సిడీ ఇప్పించి మార్కెటింగ్ చేసుకోవడానికి బైక్ వంటి సదుపాయాలన్నీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. చెంచు వారికి 40 శాతం సబ్సిడీ ఉన్నా కూడా అది కూడా కట్టలేని పరిస్థితి లో ఉన్న వారికి ఐటీడీఏ అధికారులు ముందుకు వచ్చి హరి నగరం చెంచులకు 41 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు లక్షల రూపాయలతో లక్ష 85 వేల ఫిషరీస్ ని ఈనాడు రిజర్వాయర్లో వదలడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో కూడా గిరిజనులకు సంబంధించి రాష్ట్రంలో కానీ కేంద్రంలో కానీ మాట్లాడి మీకు ఇల్లు కట్టి ఇవ్వడం మా బాధ్యతగా తీసుకొని చేస్తానన్నారు.

## హోరాహోరీగా వృషభరాశుల బండలాగుడు పోటీలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని మూడు రాళ్లపల్లి గ్రామంలో దేవాలయాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వృషభరాశులకు రాష్ట్రస్థాయి న్యూ కేటగిరి విభాగం కు బండలాగు పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలు హొరాహొరీగా సాగాయి. దాదాపు 16 జతలు వృషభరాశులు పోటీల్లో పాల్గొనగా బాపట్ల జిల్లా వేటపాలెం కు చెందిన ఆర్కే బుల్స్ వృషభరాశులు మొదటి స్థానాన్ని దక్కించుకున్నాయి. ఈ మొదటి స్థానం గెలుపొందిన వృషభ రాశుల్లో యజమానులకు చాగలమర్రికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చక్రం సంస్థల అధినేత ముల్లా షబీర్ అహ్మద్ మొదటి ప్రైజు హొండా 125 సిసి సామర్థ్యం గల బైకును అందజేశారు. రెండవ బహుమతి బోరెడ్డి కేశవరెడ్డి 100 సిసి సామర్థ్యం గల చైన్ బైక్ ను, మోహన్ రెడ్డి ముత్రాళ్లపల్లె, మాచమల్లు రామాంజనేయ రెడ్డి ప్రొద్దుటూరు ఇరువురు అందజేశారు మూడవ బహుమతి నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి వృషభరాశులకు 40 వేల రూపాయలను ముద్దనూరు షేక్ మహమ్మద్ రఫీ అందజేయగా 4,5,6 బహుమతులను కూడా గెలుపొందిన వృషభరాశుల యజమానులకు రూ. 30వేలు, రూ. 20వేలు, రూ. 15వేలు చొప్పున విజేతలకు అందజేశారు. ఏడవ జత కూడా ప్రధానమైన గిఫ్ట్ ను అందజేయగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి వృషభరాశులకు రూ. 5వేల చొప్పున కమిటీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా చక్రం సంస్థల అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ మూగజీవాలను కష్టతరంగా కాకుండా మాటలతోనే తోలు ఏ విధంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వృషభరాశుల యజమానులకు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతల బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## అధికారులం సమన్వయంతో పని చేద్దాం..

# భక్తుల సేవలో తరిద్దాం

### – 100 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు



మహానంది క్షేత్రంలో కోఆర్డినేషన్ సమావేశంలో మాట్లాడుతూ ఆర్డీవో



ఏర్పాట్లను పరిశీలిస్తూ సూచనలు చేస్తున్న అధికారులు

**మహానంది, మెజరన్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో అధికారులందరం సమన్వయంతో పని చేస్తూ భక్తుల సేవలో తరిద్దామని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మహానందిలోని పోచా విశ్రాంతి భవనంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల రెండవ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నంద్యాల ఏఎస్పీ మందా జావళి అల్ఫోన్స్, ప్రత్యేక అధికారి రామాంజనేయులతో పాటు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి సమావేశంలో నిర్ణయించిన ఏర్పాట్లపై అధికారులు తమ నివేదికలను సమర్పించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులు సంతోషకర వాతావరణంలో స్వామివార్ల దర్శనాలు చేసుకునే విధంగా అధికారులు విధుల నిర్వహించాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున క్యూలైన్ల వద్ద, ఆలయ పరిసర ప్రాంతాలలో త్రాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లును చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అన్నారు. శానిటేషన్ కొరకై సిబ్బందిని విడతల వారీగా విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చెసుకోవాలని డిఎల్పివో అధికారులకు సూచించారు. శానిటేషన్లో ఎక్కడా లోటు ఉండకూడదని అన్నారు. క్షేత్ర పరిసర ప్రాంతం అంతా శుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రసాదాలు, టికెట్ల విక్రయ కేంద్రాలు మరిన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులకు సూచించారు. క్షేత్రంలో విధులు నిర్వహించే ప్రతి శాఖా ఉద్యోగి భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని, అసభ్యకర పదజాలాన్ని ఎక్కడా వాడకూడదని అన్నారు. ప్రతి నిత్యం మైక్ ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. మహిళలు, పురుషులు బట్టమార్చుకునేందుకు ఏర్పాట్లు చేసిన గదులను మరింత సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఏఎస్పీ జావళి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో 100మందికిపైగా సిబ్బందితో మహానంది క్షేత్రంలో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో 20 సీసీ కెమోరాలను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు తెలిపారు. ఆర్టీసీ డీఎం సాంబశివరావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మహానంది క్షేత్రానికి 25 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. గాజులపల్లె ఆర్ఎస్ నుంచి ప్రత్యేక బస్సును నడుపుతామని అన్నారు. విద్యుత్ డీఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిరంతర విద్యుత్ అందిస్తామని, ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల, లైన్ల మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు. వైద్యాధికారి డాక్టర్ భగవాన్ దాస్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆర్అండ్‌బీ అధికారులకు ఆర్డీవో పలు సూచనలు చేశారు. మహానంది నుంచి బోయిలకుంట్ల వెళ్ళే దారిలో గుంతలు మరమ్మత్తులు చేయించాలని, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, దానిని సుగమమం చేయాలని సూచించారు. కనీస మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపాలలో రైతులు ధాన్యం ఆరబోస్తున్నారని, వాహనదారులకు ఇబ్బందులు అవుతాయని, బ్రహ్మోత్సవాల సమయంలో ధాన్యం ఆరబోయకుండా చూడాలని అన్నారు. కలిసికట్టుగా పని చేస్తూ ఉత్సవాలను దిగ్విజయం చేద్దామని అన్నారు. ఉత్సవాల ప్రత్యేక అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ సామాన్య భక్తులు సైతం ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకొని వెళ్ళే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఆర్డీవో, ఏఎస్పీలు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేస్తూ అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్డబ్లుఎస్ ఏఈ పవన్‌కుమార్, డాక్టర్ వెంకటరెడ్డి, డీఆర్వో హైమావతి, ఏఈవో మధు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రైతుల సంక్షేమానికి మేము కట్టుబడి ఉన్నామని, రైతులు బాగుండాలని, రైతులు సమస్యలతో బాధపడకుండా ఉండేందుకు కృషి చేస్తామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంగళవారం రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల హజరైయ్యారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులు, టిడిపి నాయకులు మాధవరం స్వామి, కరణం రాములు మాట్లాడుతూ ఊటకొండ చెరువు నుండి మాధవరం గ్రామంలోని వంకకు నీరు వదలాలని ఎమ్మెల్యే కోట్లను కోరారు. త్రాగునీటి సమస్య ఉందని, బోరు ఏర్పాటు చేయాలని, 15 గోకుల్ షెడ్లు కావాలని రైతులు ఎమ్మెల్యే కోట్లను కోరారు. గ్రామంలో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని, ఊటకొండ చెరువు నుండి వంకకు నీరు వదిలితే మాధవరం, రామకృష్ణాపురం గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఎమ్మెల్యే కోట్ల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఏడాదికి నీటితో నింపుతానని, గ్రామంలోని రైతులు బాగుండాలని, రైతులకు సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.

**ముఖాముఖీ కార్యక్రమానికి అధికారులు డుమ్మా :** మాధవరం గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖీ కార్యక్రమానికి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీశాఖ అధికారులు డుమ్మా కొట్టారు. గ్రామంలోని రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాల్సిన అధికారులు హజరుకాకపోవడంతో ఎమ్మెల్యే కోట్ల అధికారులు వారి విధుల పట్ల నిర్లక్ష్యానికి ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశిల్దార్ భారతి, వెటర్నరీ ఏడి కిషోర్‌కుమార్, సర్పంచ్ ముత్త లక్ష్మినారాయణ, టిడిపి నాయ కులు మాధవరం స్వామి, కరణం రాము, పుల్లా రెడ్డి, ప్రసాద్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజాపీరా, చంద్రపల్లి లక్ష్మినారాయణయాదవ్, ఆర్‌ఈ. నాగ రాజు, గార్లదిన్నె సుధాకర్, బావిపల్లి సతీష్, కల చట్ల ప్రసాద్, రాజా రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాధవరంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో పలు విభాగాలలో ఉండే హెడ్ నర్స్, వార్డు ఇంచార్జ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి పేషెంట్లకు అందుతున్న ట్రీట్మెంట్ తదితర అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పలు విభాగాలలో ఉండే వైద్య పరికరాలు, బాత్‌రూంలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకునే బాధ్యత నర్సింగ్ హెడ్ సిస్టర్స్‌దేనని అన్నారు. ఆసుపత్రిలో రోగులను మర్యాద పూర్వకంగా పకలరించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో పలు విభాగాలను ఆకస్మిక తనిఖీ చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ సింధు, సుబ్రమణ్యం, నర్సింగ్ సూపరింటె ండెంట్ సావిత్రిబాయి, హెడ్ సిస్టర్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్

## భారతీయ ఆధ్యాత్మిక వారసత్వ సుసంపన్నమైన దేశం భారతదేశం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం శ్రీరామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఏజీఎం శివనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా శివనాగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు రామకృష్ణడిగ్రీ కళాశాల అనేపేరు ఉండడం రామకృష్ణ పరమహంస పైన ఉన్న భక్తి భావం వల్ల అన్నారు. భారతదేశం గొప్ప ఆధ్యాత్మిక గురువుల పరంపర ఉన్న దేశం అని అది దేశ వారసత్వానికి పునాది రాయి వంటిదన్నారు. అన్ని మతాల సారాంశం ఒకటేనని ఆనాడే మతసామరస్యానికి మారుపేరుగా రామకృష్ణ పరమహంస నిలిచారన్నారు. విద్యార్థులు విజ్ఞానం విలువలు కష్టపడే మనస్తత్వం



ఆధ్యాత్మిక గురువు శ్రీరామకృష్ణ పరమహంస చిత్రపటానికి పూలమాల వేస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

వీటివల్ల గొప్పే లక్ష్యానికి చేరుకుంటారన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తి మహాపురుషుడు జయంతి వేడుకలు జరుపుకోవడం గొప్ప అదృష్టమన్నారు. గొప్ప ఆశయాలు బోధనలు జీవన విధానం విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. రామకృష్ణ పరమహంస అసలు పేరు గదాధర్ ఛటోపాధ్యాయ అని చిన్నతనం నుంచి సాధువుల ప్రసంగాలు వింటూ వారికి సేవలు చేసేవారు అలాగే చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక భావజాలంతో తనకు కలిసివచ్చిన కాళీదేవి ఆలయానికి పూజారిగా ఉంటూ కాళీదేవి మాత గురించి ప్రార్థిస్త మాతను ప్రసన్నం చేసుకున్న గొప్ప పురుషుడు రామకృష్ణ పరమహంస అన్నారు. ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస గొప్ప ఆధ్యాత్మిక విలువలతో జీవితాన్ని కొనసాగించారన్నారు. మంచి భోజన ప్రియుడని ఒక్కొక్కసారి ఆయన ప్రవర్తన చిన్నపిల్లల ప్రవర్తన లాగా ఉంటుందన్నారు. రామకృష్ణ పరమహంస వంటి మహాపురుషులు భారతదేశ భూమిని పుణ్యభూమిగా మలిచారన్నారు. అనంతరం శివనాగిరెడ్డిని మెమోంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితాసరస్వతి, హేమ బిందు, వసంతరావు, శ్రీకాంత్, నిర్మలజ్యోతి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయురాలి మృతి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి (61)సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ యేడాది ఏప్రిల్ ఆఖరిన ఆమె పదవీ విరమణ ఉన్నట్లు తెలస్తోంది. ఆమె భర్త స్థానిక యఫ్ఆర్ హైస్కూల్ అధినేత రఘునాథ్ గత ఐదు రోజుల క్రితం కుంబమేళాకు వెళ్లారు.



ఆఖరి చూపుకు తరలి వచ్చిన విద్యార్థులు

అయితే భార్య మృతి సంఘటన విషయం తెలుసుకొని మంగళవారం హుటాహుటిన ఢిల్లీ నుండి తిరుగు ప్రయాణం చేపట్టారు. నేడు బుదవారం గ్రామానికి చేరుకునే అవకాశం ఉండటంతో ఆయన వచ్చిన వెంటనే ప్రధానో పాధ్యాయురాలు పద్మావతి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ ఉపాధ్యాయురాలు మృతి చెందిన విషయం తెలుసుకొన్న విద్యార్థినీ,విద్యార్థులు ఆమె ఆఖరి చూపును చూసేందకు తరలి వచ్చారు. తమ టీచర్ ఇక లేదంటూ విలపించారు. అంతే కాకుండా మండలంలోని పలువురు అధికారులు,నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమయాజుల పల్లె గ్రామం దగ్గర జాతీయ రహదారిపై బేతంచెర్ల యూటర్న్ దగ్గర మంగళవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల బుగానిపల్లె గ్రామానికి చెందిన షేక్షావలి భార్య మహబూబీతో కలిసి ద్విచక్ర వాహనంపై కర్నూలు వైపు నుంచి జాతీయ రహదారి బేతంచెర్ల క్రాస్ వద్ద మలుపు తిరుగుతుండగా కర్నూలు వైపు నుంచి నంద్యాల వెళుతున్న కారు అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో షేక్ మహబూబీ(45) అక్కడికక్కడే మృతిచెందింది. భర్తకు స్వల్ప గాయాలు అయ్యాయని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని సుంకులమ్మ గుడి సమీపంలో మంగళవారం ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగింది. నట్ల కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి (41) కోవెలకుంట్లలోని కుందూ నుంచి బెల్క్ తోలుకొని సుంకులమ్మ గుడి వద్ద ట్రాక్టర్ అన్‌లోడ్ చేసేందుకు ట్రాక్టర్ వెనుక వైపు ట్రాలీ డోర్ తొలగించి ముందుకు వస్తుండగా రాయి తగిలి కిందపడటంతో ట్రాక్టర్ ఇంజన్‌కు సంబంధించి వెనుక టైర్ తలపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సిసి రోడ్డు కాలువలు నిర్మించాలి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలోని కొండపేటలో సిసిరోడ్డు కాలువలు నిర్మించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అన్నారు. మంగళవారం కొండపేట ఏరియా వీరభద్ర స్వామి గుడి ఆవరణలోని స్థానికులతో కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలపై పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపేటలో సిసిరోడ్లు,మురికి కాలువలు నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆనంద్, రవి,స్థానికులు కృష్ణ,కరిమాబి, అంజనమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలలో ఈ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో రైతులు ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉయ్యాలవాడ,ఉప్పలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య




మాట్లాడుతున్న ఏఓ సుధాకర్

నమోదుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటివరకు 2675మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రతి రైతుకు లబ్ధి చేకూరే విధంగా వ్యవసాయ శాఖ పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో పిఎం ఫసల్ భీమా యోజన,అన్నదాత సుఖీభవ తదితర సబ్సీడీ పథకాలు ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ ఆధారంగానే వర్తింప చేస్తారని కావున ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ టి బాస్కర్,విహెచ్ఎలు వెంకటేశ్వర్లు, రవికుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మెన్ కలిసిన సురేష్ బాబు



మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సురేష్ బాబు

**కల్లూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్‌ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మంగళవారం కర్నూలుకు విచ్చేసిన మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్‌ను స్థానిక బిర్లా గేట్ సమీపాన అతిథి హోటల్‌లో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్‌బాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియాపై అవగాహన

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కర్నూలు వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నందు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి పి శాంతి కళ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా మొదలగు కీటక జనిత వ్యాధులపై పునఃచరణ



మాట్లాడుతున్న జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి పి శాంతి కళ

శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి పి శాంతి కళ మాట్లాడుతూ జిల్లాలో పట్టణ ఆరోగ్య కేంద్రాల నందు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్నాయని ఆ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు,ఆరోగ్య విద్య బోధన చేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారి నూకరాజు,డెమో శ్రీనివాసులు,ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి,ఏఎంఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా జలాల పంపిణీ

**కల్లూరు, మేజర్ న్యూస్ :** మహా కుంభమేళా త్రివేణి సంఘంలోని జలాలను కర్నూలు నగరంలోని అన్ని షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ నెల 20న ఉచితంగా అందచేస్తున్నట్లు ఎస్‌జి మహాబలేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 7గంటలకు భక్తులందరికి ఉచితంగా మహా కుంభమేళా త్రివేణి సంఘంలోని జలాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులు ఎవరికి వారు ఖాళీ బాటిల్స్ తెచ్చుకోవాలని తెలిపారు.

## ఈ నెల18 నుంచి 25 వరకు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఎంఈఓలు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు అంగన్‌వాడి టీచర్లకు మండల కేంద్రంలోని ఏపి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తునన శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారులు ఓంకార్ యాదవ్, శ్రీధర్ బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అంగన్‌వాడి ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ప్రత్యేకంగా ఆరురోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నజ్మా హెప్తుల్లా, రిసోర్స్ పర్సన్స్ అంగన్‌వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని గుర్తించి తీసుకెళ్లండి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని సి క్యాంపు సెంటర్ లోని శిశు గృహంలో ఉన్న బాలురు వీరను తల్లి దండ్రులు వారి బంధువులు, పెంచుకునే వారు ఎవరైనా ఉంటే తీసుకె ళ్లవచ్చని శిశు గృహ మేనేజర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలునికి సంబంధించిన తల్లిదండ్రులు,బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే వారి వద్దనున్న ఆధారాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేదా స్త్రీ శిశు సంక్షేమ అధికారులను కలిసి బాలుడిని తీసుకెళ్లాలని కోరారు.



శిశువుగా ఉన్నప్పుడు



పెద్ద అయిన తర్వాత



# ఆదోనిలో.. భూకబ్జాల పర్వం

- పెద్ద తుంబలం ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు..
- అధికారులకు బిజెపి నేతలు ఫిర్యాదు..
- కదలని అధికార యంత్రాంగం.

**ఆదోని మేజర్ న్యూస్ :** ఆదోని నియోజకవర్గం లో భూకబ్జాల పర్వం రోజురోజుకు మితిమీరి పోతుంది అంటే అందుకు అతిశయ కరణం లేదు. 8 నెలలగా భూ కబ్జాల వ్యవహారం రోజుకో రీతిగా బయటపడుతూనే ఉంది. మున్సిపాలిటీ, మండగిరి, కొండాపురం, బైచిగిరి గ్రామాలలోని భూ కబ్జా సమస్యలు ఇప్పటివరకు ఉండగా.. ఇప్పుడు తాజాగా పెద్ద తుంబలంలో మరొకటి వెలుగు చూసింది. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 360బి లో ప్రభుత్వ భూమిని కొందరు నేతలు కబ్జాకి పాల్పడుతున్నట్లు తెలిసింది. అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ప్రభుత్వ భూమిని స్వాహా చేసేందుకు పన్నాహం పన్నారంటూ.. బిజెపి నేతలు ఇప్పటికే వారం రోజుల క్రితం రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు మాత్రం ఫిర్యాదు పై పెద్దగా స్పందించకపోవడంతో, గ్రామంలోని నేతలు కబ్జా చేసుకున్న స్థలంలో నిర్మాణ పనులను గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించే పనులు నిమగ్నమయ్యారు. గ్రామంలో దాదాపు రెండు ఎకరాల పైచిలుకు ఉన్న ప్రభుత్వ భూమిని కాజేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనారం. ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా అధికారులు చొరవ తీసుకొని కబ్జాకోరల నుండి భూములను రక్షించాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి సబ్ కలెక్టర్ ను కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.



ప్రభుత్వ భూమిలో నిర్మాణ పనులను చేస్తున్న దృశ్యం..

## మంత్రి బిసికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పత్తికొండ నియోజకవర్గంలో గత 18 రోజులుగా ఎ.ఈ మాదన్న మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధిగాహాజరైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు స్థానిక టీడీపీ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీనియర్ టీడీపీనేత మాజీ ఉప ముఖ్యమంత్రి కె.ఈ క్రిష్ణమూర్తిని మంత్రి మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం ఫైనల్ మ్యాచ్ ప్రారంభోత్సవంలో పాల్గొని క్రికెటర్లతో కరచా లనం చేశారు. తాను స్వయంగా బ్యాటింగ్ మరియు బోలింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసీ ఛైర్మెన్ కొనకళ్ల నారాయణ, తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ బత్తిన వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం - ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో తెలుగుగంగ ఆయకట్టు దారులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం ఆమె నంద్యాల పట్టణంలోని తెలుగుగంగ కార్యాలయంలో ప్రాజెక్టు ఛైర్మన్ సంజీవకుమార్‌తో కలిసి డీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తెలుగుగంగ దివంగత ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు పుణ్యమని అన్నారు. ఫ్యాక్షన్ జోన్‌గా ఉన్న జిల్లాలోని చాలా మందిని రైతులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ రోజు రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నాయంటే తెలుగుదేశం పార్టీ పుణ్యమని అన్నారు. రైతులను ఎవరినీ ఇబ్బంది పెట్టనియ్యమని అన్నారు. రైతులకు ఏం కావాలో తెలుసుకొని అసెంబ్లీలో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

## 2వ మండల బిజెపి అధ్యక్షుడిగా భార్గవ రామ్ ఎన్నిక

**కల్లూరు, మేజర్ న్యూస్ :** పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు పట్టణ బిజెపి 2వ మండల అధ్యక్షుడుగా భార్గవ రామ్ ఎన్నికైనట్లు జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి గీతా మాధురి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి 2వ మండల అధ్యక్షుడు భార్గవ రామ్ మాట్లాడుతూ తనను 2వ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బిజెపి నాయకు లు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 2 మండల ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎస్ నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, దిలీప్ శర్మ, రామాంజనేయులు,మధు కుమార్,గంగాధర్, రామ్మోహన్‌రెడ్డి,రవితేజ,రామకృష్ణ, . దనలక్ష్మి, మహేష్, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియాను ఎంఆర్పీ ధరకే విక్రయించాలి

### - కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు - ఏడీఏ రాజశేఖర్

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** యూరియాను ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని వ్యవసాయ శాఖ ఏడీఏ రాజశేఖర్ అన్నారు. డీలర్లు ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం ఆయన నంద్యాలలో పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వ్యవసాయాధికారి ప్రసాదరావుతో కలిసి సంజీవరెడ్డి న్యూవాసువాహిని, భైసాని దుకాణాలను తనిఖీ చేసి యూరియా క్రయ, విక్రయాల గురించి పరిశీలించి పలు పత్రాలను, రిజిస్ట్రర్లను, బిల్లు బుక్కులను, నిల్వ ఎరువులను పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని అన్నారు. మోతాదుకు మించి యూరియాను కొనుగోలు చేయరాదని అన్నారు. ఎరువుల దుకాణాదారులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మకాలు జరిపితే 1985 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ రాజశేఖర్, వ్యవసాయాధికారులు

## శ్రీ మఠంలో గురువైభోత్సవాలు

- మార్చి1నుండి 6వరకు 404వ పట్టాభిషేక మహోత్సవం
- టీటీడీ వస్త్రాలు అధికారుల సమర్పణ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్ధుల ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర గురువైభోత్సవాలు మార్చి 1నుంచి 6వ తేదీ వరకు జరగనున్నాయని మఠం మేనేజర్ వెంకటేష్ జోషి తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. మార్చి 1న పట్టాభిషేక మహోత్సవం, 6న 430వ వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే ఈ సందర్భంగా మార్చి 5న టీటీడీ అధికారులు ఈ వస్త్రాలను మఠం పీఠాధిపతికి సమర్పించనున్నారు. సాయంత్రం శ్రీ యోగేంద్ర మంటపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా కూచిపూడి నాట్యం, భరత నాట్యం, హిందూస్తాని వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అలాగే వివిధ సామాజిక కార్యక్రమాల్లో సేవలందించిన వారికి మఠం పీఠాధిపతి గురువైభోత్సవ అవార్డులను ప్రధానం చేస్తారు. ప్రత్యేకంగా రాఘవేంద్ర స్వామి పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా ఉంజల సేవ నిర్వహిస్తారు. వర్ధంతి సందర్భంగా విశేష క్షీరాభిషేకం,పంచామృతాభిషేకాలు రాఘవేంద్రస్వామి బృందావనానికి పూజలు నిర్వహిస్తారన్నారు. 6న చెన్నైకి చెందిన భక్తులు వందమంది పాదనాదాహార సమర్పణ సేవ కార్యక్రమం రాఘవేంద్రస్వామి మఠం ప్రాంగణంలో నిర్వహిస్తారు. ఈ గురుభకోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు మఠం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మఠం అధికారులు తెలిపారు.

## పిల్లలకు అర్ధమయ్యేలా బోధించండి



**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి దేవి అంగన్వాడి టీచర్లకు సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంఈఓ లు యశోద మోహన్ రెడ్డి అధ్యక్షతన అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి దేవి మాట్లాడుతూ అంగ న్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాల నుండి ఎనిమిది సంవత్సరాల పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆరు రోజుల పాటు ఉదయం 9 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు అంగన్వాడి టీచర్లకు బోధించడంలో మెలుకువలు నేర్పిస్తామన్నా రు.అభ్యసనను బలోపేతం చేయటం, పిల్లలు ఆటలు, పాటలు ద్వారా అభ్యాసన చేయడం, తల్లితండ్రులకు సమాజం భాగస్వామ్యం, తదితర అంశాలు పై అవ గాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు విద్య అభ్యాసం బలోపేతం చేసి చిన్నపిల్లల భవిష్యత్తుకు మంచి పునాది అవుతుందని వారు ఆశాభా వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఉపాధ్యా యులు రాజశేఖర్ ,సుదర్శన్ ,శ్రీనివాసులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా జైలు, మహిళా జైలు తనిఖీ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళా కారాగారమును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్,ఒక పేరా లీగల్ వాలంటీర్ ఉంటారని వారు ఖైదీలకు న్యాయ సలహాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం,ఖైదీలు పాల్గొన్నారు.



జైలును సందర్శిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ అధికారి లీలా వెంకట శేషాద్రి

# బ్రహ్మోత్సవం శోభిల్లేలా..!



నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం ఏ క్షేత్రంలో లేని విధంగా శ్రీశైల మహాక్షేత్రంలోనే స్వామివారి పాగాలంకరణ.. శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రతిరోజు వాహన సేవలు.. గ్రామోత్సవం, మహా శివరాత్రి రోజున ప్రభోత్సవం, లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.. కల్యాణోత్సవం..ఆ తర్వాత రథోత్సవం,తెప్పోత్సవం...ఇది శ్రీశైల మల్లన్న బ్రహ్మో త్సవ వైభవం. శ్రీశైల క్షేత్రంలో బుధవారం నుంచి 11 రోజుల పాటు చేపట్టే బ్రహ్మోత్సవాలు మరింత శోభిల్లేలా దేవస్థానం విస్తృత ఏర్పాట్లు వేసింది.. దేవస్థానం ఈవో ఎం. శ్రీనివా సరావు బ్రహ్మోత్సవాల నిర్వాహ ప్రత్యేక దృష్టి సారించారు.





- 11 రోజుల పాటు వైభవంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు
- 35 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధం
- క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు
- శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్
- ఈనెల 23న మల్లన్నకు పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం
- బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీశైల క్షేత్రం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం నుంచి 11 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దేదీప్యమానంగా నిర్వహించనున్నారు.ఉదయం యాగ శాల ప్రవేశంతో బ్రహ్మో త్సవాల క్రతువులు ప్రారంభమవుతాయి.సా యంత్రం సకల దేవతాహ్వానపూర్వక ధ్వజారోహణ,ధ్వజపటావిష్కరణ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు.ప్రతిరోజు భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు వివిధ వాహన సేవలను నిర్వహిస్తారు. 20నభృంగి వాహనసేవ,21న హంస వాహనసేవ,22న మయూర వాహన సేవ,23న రావణ వాహనసే,24న స్వామిఅమ్మవార్లకు పుష్పపల్లకి సేవ. 25న గజ వాహన సేవ,26 మహా శివరాత్రి రోజున ప్రభోత్స వం,నందివాహనసేవ,రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,దివ్య కల్యాణోత్సవం,27న స్వామి అమ్మవార్లకు రథోత్సవం, తెప్పోత్సవం,28న బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి, సాయంత్రం మార్చి 1న అశ్వ వాహనసేన,పుష్పోత్సవం, శయనోత్సవం,ఏకాంతసేవ నిర్వహిస్తారు.

**పట్టువస్త్రాల సమర్పణ :** శివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం శ్రీ కాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం,శ్రీకాళహస్తి తరపున మల్లన్నకు పట్టు వస్త్రాల సమర్పిస్తారు.అలాగే 20న శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం, ద్వారకా తిరుమల,21న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ, 22 ఉదయం శ్రీవరసిద్ధివినాయక స్వామి వార్ల దేవస్థానం (కాణిపాకం),సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం వారు, 23న రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాల ను సమర్పించనున్నా రు.



శ్రీశైలం ఈవో ఎం.శ్రీనివాసరావు

**చలువ పందిర్లు :** శివదీక్షా శిబిరాలు,టోల్ గేట్ సమీపంలోగల బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్దగల బాలగణేశ వనం, ఆలయ దక్షిణభాగంలో గల రుద్రాక్షవనం, శివాజీగోపురం ఎదురుగా గల శివాజీపార్కు,తెలుగు విశ్వవిద్యాలయం సమీపంలో గల రుద్రాపార్కు,మల్లమ్మ కన్నీరు మొదలైన చోట్ల చలువ పందిర్లు వేసి భక్తులు సేద తీరేందుకు అవకాశం కల్పించబడుతుంది.సాక్షిగణపతి, పార్కిం గ్ ప్రదేశాలు, అన్నదానభవనము,కల్యాణకట్ట, చండీశ్వరసదనం మొదలైన ఆరుబయలు ప్రదేశాలలో కూడా చలువపందిర్లు వేయబడ్డాయి. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణములో ఈ చలువపందిర్లు ఏర్పాటు చేశారు.

**ఆర్జిత సేవలు,దర్శనములు :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 19 నుండి మార్చి 1 వరకు అన్ని ఆర్జిత సేవలు,పరోక్షసేవలు నిలిపివేయబడ్డాయి.ఈ ఉత్సవ రోజులలో భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అయితే జ్యోతిర్ముడి కలిగియున్న శివదీక్షాభక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదు రోజులపాటు అనగా 19 నుండి 23 వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించబడింది.ఉత్సవాలలో 23 రాత్రి 7.30 గంటల నుండి మార్చి 1 రాత్రి వరకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం పూర్తిగా నిలిపి వేయబడుతుంది.

**విరామ దర్శనం :** ఉత్సవ రోజులలో తేదీ 19 నుండి 1 వరకు ప్రముఖులకు విరామ దర్శన వేళలో మాత్రమే దర్శనం కల్పించబడుతుంది.సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ విరామ దర్శనం ఏర్పాటు చేయబడింది.మొదటి విడత ఉదయం గం. 6.30 ని.ల ను ంచి గం. 7.30ని.ల వరకు,రెండవ విడత :ఉదయం గం.10.30 ని.ల నుం చి గం. 11.00ని.ల వరకు,మూడవ విడత :మధ్యాహ్నం గం. 2.30 ని. ల నుంచి గం.03.00 ని. ల వరకు,నాలగవ విడత : రాత్రి గం. 07.00 ని. ల నుంచి గం. 7.30ని.ల వరకువిరా మ సమయములోకూడా సర్వదర్శనం క్యూలైన్లు యథావిధిగా కొనసాగుతాయి.

**క్యూలైన్ల నిర్వహణ :** భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఉచితదర్శనం, శీఘ్రదర్శనం,అతి శీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేయబడుతాయి.ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది.రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది.సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకు వీలుగా మొత్తం 17 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది.శీఘ్రదర్శనం (రుసుము రూ.200/-లు) క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున (క్యాంటీన్ భవనం తొలగించిన చోట) నుంచి ప్రారంభమవుతుంది.అతిశీఘ్రదర్శన క్యూలైన్ (రుసుము రూ.500/- లు) క్యాంపుకోర్టు భవనము నుండి ప్రారంభమవుతుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లుల క్యూలైన్ ఉమరామా లింగేశ్వరస్వామి ఆలయం ముందు నుంచి ప్రారంభమవుతుంది.ఈ క్యూలైన్ల ద్వారా వచ్చే భక్తులు వేచివుండేందుకు క్యూకాంప్లెక్స్ నందు మొత్తం 8 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లు చేయబడుతున్నాయి.. క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మంచినీరు అందించబడుతుంటాయి. అదేవిధంగా క్యూలైన్లలో కూడా భక్తులకు నిరంతరం మంచినీరు అందించబడుతుంది.



**శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ :** శివదీక్షను స్వీకరించిన దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతించడం జరుగుతుంది.ఆలయ ఉత్తరభాగంలోగల చంద్రవతి కల్యాణమండపం నుంచి ఈ క్యూలైన్ ప్రారంభించబడుతుంది.శివదీక్షాభక్తులు దర్శనానికి వేచివుండే విధంగా చంద్రవతి కల్యాణమండపంలో మొత్తం 4 కంపార్టుమెంట్లు ఏర్పాటు చేయబడ్డాయి.

**శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ :** శివమండలదీక్షను,అర్ధమండలశివదీక్షను స్వీకరించిన భక్తులు జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామి స్వామివారికి జ్యోతిర్ముడి సమర్పించడం సంప్రదాయం.పాతాళగంగ రోడ్డుమార్గంలోని శివదీక్షా శిబిరాల వద్ద నేటి నుండి మార్చి 5 వరకు జ్యోతిర్ముడి ( ఇరుముడి) సమర్పించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

**35 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధం :** బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 35 లక్షల లడ్డుప్రసాదాలను భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక రూపొందించబడుతుంది.మొత్తం 15 శాశ్వత కౌంటర్ల ద్వారా అడ్డుప్రసాదాలు అందజేయబడుతాయి.వీటికి అదనంగా దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనం వద్ద 4 తాత్కాలిక కౌంటర్లు,గణేశ సదనం ఎదురుగా - 2 తాత్కాలిక కౌంటర్లు (అదనపు కౌంటర్లు)సి.ఆర్.ఓ కార్యాలయం వద్ద 2 తాత్కాలిక కౌంటర్లు (అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు.

**ఉచితంగా లడ్డు ప్రసాదాల వితరణ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో నాలుగురోజులపాటు అనగా 24 మంచి 27 వరకు భక్తులకు ఉచితంగా లడ్డుప్రసాదాలు అందజేయబడుతాయి.ఒక్కోభక్తుడికి ఒక లడ్డు ఉచితంగా ఇవ్వబడుతుంది.

**ఉచిత బస్సులు :** భక్తుల సౌకర్యార్థం బ్రహ్మోత్సవాలలో ఉచిత బస్సులు ఏర్పాటు చేయబడ్డాయి.మొత్తం 10 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

**పాదయాత్ర భక్తులకు మంచినీటి సదుపాయం :**వెంకటాపురం,నాగలూటి, పెద్దచెరువు,భీమునికొలను మెట్లమార్గం,కైలాసద్వారం, హాటకేశ్వరం, సాక్షిగణపతి మొదలైనచోట్ల మంచినీటిసదుపాయం కల్పించడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ :** భక్తులకు ఆలయ సమీపంలోగల (దేవస్థానం పరిపాలనాభవనం వెనుకభాగంలో) అన్నపూర్ణ భవనంలో అన్నప్రసాదాలను అందజేయబడుతాయి.బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక విధులు నిర్వహించే వివిధ శాఖల సిబ్బందికి, శివసేవకులకు ( స్వచ్ఛంద సేవకులకు), ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరగు కళాకారులకు అన్నప్రసాద వితరణ భవనంలోనే అల్పాహారం,భోజనం ఏర్పాట్లు చేశారు.

**కమాండ్ కంట్రోల్ రూమ్ :** అన్నదాన భవనసముదాయం వద్ద కమాండ్ కంట్రోల్ రూములో కంట్రోలింగ్ పాయింట్ ఏర్పాటు చేయబడింది.కంట్రోల్ రూములో 21 ఎల్.ఈ.డి టీవీలు అందుబాటులో ఉన్నాయి.20 పి.టి.జెడ్ కెమెరాలు,2 పీపుల్స్ కౌటింగు కెమెరాలు,553 స్టాటిక్ సి.సి.కెమెరాలు,3 వెహికల్ నెంబర్ ప్లేట్ డిటెక్టివ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రతి భక్తుడు అతిథి :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి తరలివచ్చే ప్రతి ఒక్క భక్తుడు తమకు అతిథి అని దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు..మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో సమావేశంలో మాట్లాడారు.బుధవారం నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలను వైభోవోపేతంగా, శాస్త్రోకంగా,సంప్రదాయాన్ని అనుసరించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తామని ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భక్తులు కూడా దేవస్థానానికి సహకరించి..భక్తులు సౌకర్యాలను వినియోగించుకుని, సౌకర్యవంతమైన దర్శనం చేసుకుని సంతోషంగా తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. మంత్రుల సమీక్ష సమావేశంలో తీర్మానించిన అంశాలు దేవాదాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు ఎక్కడ ఏ చిన్న లోటుపాట్లు జరిగిన భక్తులు కూడా పెద్ద మనసుతో సహకరించాలన్నారు.ముఖ్యంగా సిబ్బంది భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని హితవ్ పలికారు.

గతం కంటే 30 శాతం అదనపు ఏర్పాట్లు చేసామని తెలిపారు. భక్తులందరికీ శ్రీ స్వామి అమ్మవార్ల సంతృప్తి దర్శన భాగ్యం కలిగేలా తనవంతు కృషి చేస్తానన్నారు.

**ఈనెల 23న శ్రీశైలంకి సీఎం చంద్రబాబు :** శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించేందుకు ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం రానున్నట్లు దేవస్థానం ఈవో తెలిపారు.అలాగే రాష్ట్ర గవర్నర్ కూడా బ్రహ్మోత్సవాల సంద ర్భంగా మల్లన్నను దర్శించు కునేందుకు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

సూర్య

బుధవారం | 19 ఫిబ్రవరి 2025

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



భక్తులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** అధికారులు సమన్వయంతో పనిచేసి యాగంటి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారంనాడు యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంత్రి బి.సి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీయాగంటి ఉమామహేశ్వరులను దర్శించుకున్న అనంతరం సమీక్షలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల విషయంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను చేపట్టాలని క్యూలైన్ల ఏర్పాటు పారిశుధ్యం, వైద్యం , ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో మూడు రోజులపాటు వాహన టోల్‌గేట్లను రద్దు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. అదే విధంగా ఆలయానికి వచ్చిన భక్తులకు 5రోజులపాటు ఉచిత లడ్డూ ప్రసాదాన్ని అందజే యాలని తెలిపారు. వేసవి కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రధాన ఆలయంలో సొంత ఖర్చులతో ఏసీ సౌకర్యాన్ని కల్పిస్తామని సెలవిచ్చారు. యాగంటి ఆయకట్టు గ్రామాల ప్రజలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక దర్శనం పేరిట దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బంది పెట్టకూడదని వీలైనంత వరకు క్యూలైన్ల ద్వారానే స్వామిని దర్శించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ ఈ.ఓ బి. చంద్రుడు, ఆలయ ప్రత్యేక అధికారి హరిచంద్రా రెడ్డి, ఎంపిడిఒ రమణ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ సాయికృష్ణ, ఈ.ఒ.ఆర్డీ శరత్ కుమార్ రెడ్డి, వెలుగు ఏపిఎం అడ్డాకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి పై అవగాహన



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రగూడూరు గ్రామ ప్రభుత్వ పాఠశాల నందు క్షయవ్యాధి పై ఆత్మకూరు టి బి యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయవ్యాధి లక్షణాలను టిబి సూపర్ వైజర్ చెరుకు రవికుమార్ వివరించారు. ముఖ్యంగా చిన్న పిల్లలో పోషకాహార లోపం వల్ల వస్తుందని తెలిపారు. 15రోజులకు మించి దగ్గు, జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గటం వంటి లక్షణాలున్నవారు క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. విద్యార్థులలో రోగ నిరోధక శక్తి పెరగాలంటే వ్యాయామం, యోగ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుస్వరూపరాణి, హెల్త్‌అసిస్టెంట్ మూర్తుజావలి,ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అఖిలప్రియ



చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధిత కుటుంబాలకు మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చాగలమర్రి మండలం మద్దూరు గ్రామానికి చెందిన మాధం లక్ష్మీదేవికి 60 వేలు, జమ్ములదిన్నె రామ సుబ్బమ్మకు 45000 వేలు విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు,సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిల్లల మానసిక ఆరోగ్యం దృష్టి సారించాలి-ఎంఈఓ.జ్యోతి



శిక్షణ కార్యక్రమములో మాట్లాడుతున్న ఎంఈఓ. జ్యోతి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో మంగళవారం మండల విద్యాధికారిని జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంఈఓ. జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే సేవల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని సూచించారు. పిల్లలకు అందించే అనుబంధ పోషక ఆహారం ఎలా,ఏప్పుడు, ఏవిధంగా అందించాలి అనుబంధ ఆహారం ద్వారా పిల్లల మానసిక ఆరోగ్యం పై అవగాహన,పిల్లలకు అర్థమైయే విధంగా విద్యానందించడం, పోషణ, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం,ఎప్పటిప్పుడు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం,ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం,పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్ని అప్పుడే శిశు సంక్షేమ శాఖ లక్ష్యాలను చేరు కోగలమని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారిని జ్యోతి, ఎంఈఓ-2 ఆదంభాష, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అన్నారు. పాములపాడు చెలిమిళ్ల గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికిలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలోనే రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించేందుకు చర్యలు చేపట్టిందని సాగు భూమి ఉన్న ప్రతి రైతు కు 14 అంకెలగల ప్రత్యేక గుర్తింపు సంఖ్య పత్రం జారీ చేసే ప్రక్రియ చేపట్టిందని భవిష్యత్తులో వివిధ సంక్షేమ పథకాలు సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ సేవలు పొందాలంటే ఈ నెంబర్ అధికార గుర్తింపుగా పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, గిట్టుబాటు ధర,పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు, నేరుగా చెల్లింపులకు ఈ నంబరు తప్పనిసరి అని అన్నారు. సొంత పొలం కలిగిన రైతులు రైతు ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకం , లేదా వన్ బి అడంగల్ జిరాక్స్ వీటికి లింక్ అయిన ఫోన్ నెంబర్ తో రైతు సేవ కేంద్రాలలో ఈ విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు . డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, సిబ్బంది విజయ్ రైతులు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం



శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లలోస్కూల్ ఎడ్యుకేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ విభాగం వారి ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి సర్టిఫికెట్ కోర్సు పై అంగనవాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమంను మండల విద్యాశాఖ అధికారులు అనురాధ,న్యాంతుల్లా లు జ్యోతి ప్రజల్వన చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండల పరిధిలో అంగనవాడి కేంద్రాల టీచర్లకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. జ్ఞానజ్యోతి శిక్షణ వారికి పునాదిలాంటిదన్నారు. అభ్యసనను బలోపేతం చేయటం, పిల్లలు ఆటలు, పాటలు ద్వారా అభ్యాసన చేయడం, తల్లితండ్రులకు సమాజం భాగస్వామ్యం, తదితర అంశాల పై కోర్సు డైరెక్టర్ పాఠశాల హెచ్ఎం ఐకె శాస్త్రి, అవగాహన కల్పించారు. డి ఆర్ పి లు మాబుహుసేన్,రవిశంకర్ రెడ్డిలు ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల,సిఆర్‌పిలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో మంగళవారం రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు పలు ప్రాంతాల నుంచి 30 టీమ్‌లు హాజరయ్యాయి. గ్రామ శివార్ల లోని విశాలమైన ప్రాంతంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ లాంటి పోటీల వల్ల రైతుల మధ్య స్నేహ బంధాలు ఏర్పడతాయని ఒకరి ప్రాంత అలవాట్లు మరో ప్రాంతంకు తెలుసుకునే వీలు కలుగుతుందని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న స్వామి ఉరుసు సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఎద్దుల పోటీలను తిలకించ చేందుకు పలు ప్రాంతాల నుంచి జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ హమ్మద్, మార్కెట్ యార్డు మజీ చైర్మన్ మన్సూర్, గ్రామ సర్పంచ్ కేశవరెడ్డిమాజీసర్పంచ్ దస్తగిరి, నాగరాజు, గోవిందు, ఎర్రబాబు రాముడు. తప్పనూరు శ్రీరామరెడ్డి, వేముగోడు నరేష్ రెడ్డి తిప్పనూరు నాగార్జున రెడ్డి రాజమోహన్రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, జేమ్స్ పాల్గొన్నారు.

## పాదయాత్ర వెళ్లే శివస్వాములకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



ఉచితవైద్యశిబిరం ను ప్రారంభిస్తున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** శివస్వాములకు చేసే సేవ శివారాధనతో సమానం అని గోనెగండ్ల సీఐ గంగాధర్ అన్నారు. మంగళవారంగాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ సమీపంలో పాదయాత్ర ద్వారా శ్రీశైలం కు వెళ్లే శివస్వాముల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను సీఐ గంగాధర్‌ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్ర భక్తుల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ లాంటి మంచి కార్యక్రమాలు మున్ని జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్మసిస్టు కృష్ణకుమార్, ఆర్ఎంపీ వైద్యసంఘం నాయకులు నాగేశ్వర రెడ్డి, పులినా యక్, సంతోష్ కుమార్, సురేష్ బాబు, దోమ రమేష్, విమల పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

- టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్
- ఇమామ్, మౌజన్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయడం పట్ల హర్షం



టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్

**ఆదోని, మేజర్ న్యూస్:** "సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముస్లింల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది' అని టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, గుంతకల్లు మైనారిటీ అబ్జర్వర్ గడ్డా ఫక్రుద్దీన్ అన్నారు. 2024-25వ ఆర్థిక సంవత్సరంలో ఇమామ్, మౌజన్లకు అందాల్సిన గౌరవ వేతనాల నిధుల్లో 6 నెలలకు గాను రూ.45 కోట్లు వక్ఫ్ బోర్డుకు విడుదల చేయాలని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఆయన మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు కూటమి ప్రభుత్వం శుభవార్త తెలిపిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకునేవిధంగా.. ఇమామ్‌లకు నెలకు రూ.10 వేలు, మౌజన్లకు నెలకు రూ.5 వేలు చొప్పున అందించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ముస్లిం సమాజానికి ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అంతే కాకుండా ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట సమయాన్ని వెసులుబాటు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ముస్లిం సమాజానికి మంచి జరిగేలా ఇమామ్, మౌజన్లకు పెండింగ్ వేతనాలను విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎమ్డీ ఫరూఖ్ లకు ఈ సందర్భంగా గడ్డా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని అందుచేత విద్యార్థినీ, విద్యార్థులు ఈ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోనెగండ్ల సీఐ గంగాధర్ కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు సైబర్ నేరాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో నేను సైబర్ స్మార్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపే వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైన సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీనెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈవ్టీజింగ్ కు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ఉపకారగారాన్ని జిల్లా ఐదవ అదనపు న్యాయమూర్తి తనిఖీ



నిందితులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఉపకారాగరాన్ని జిల్లా ఐదవ అదరపు న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్ వి వి ఎస్ మురళి కృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపకారాగారంలోని నిందితులతో మాట్లాడారు. వారి సమస్యలను ఆలకిఁచారు. న్యాయవాదిని పెట్టుకోలేని నిందితులకు న్యాయవాదిని ఉచి తంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఉపకారాగారంలో ఏదైనా సమస్యలు ఉన్నచో ఉపకారా గారంలోని లీగల్ హెయిడ్ క్లినిక్ లోని న్యాయవాది ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఆన్లైన్ నెంబర్ 15,100 ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి యోగేష్ కుమార్, ఉపకారదార సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు 90-శాతం సబ్సిడీతో డ్రిప్పు



రైతులకు డ్రిప్పు, స్పింకర్ల సబ్సిడీ ని వివరిస్తున్న ఏఓ. మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహాల్, సి.బెళగల్ లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమమును మండల వ్యవసాయ ధికారి జి.మల్లేష్ కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమము ద్వారా అయన మాట్లాడుతూ ముందుగా రైతు సోదరులు తప్పక రైతు రిజిస్ట్రేషన్ యూనిక్ నంబర్ పొందుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఐదు ఎకరాల లోపు రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్పు, స్పింకర్లు అందజేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు, వీహెచ్ఏ.శశిదేవి, ఎంపిఇఓ. సునంద, వెంకటేశ్వర్లు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం ..కమనీయం



కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అత్యంత కమనీయంగా జరిగింది.స్థానిక ఆలయంలో ఉదయం నుంచే గోపూజ,గణపతి పూజ,ప్రధాన కలశ,నవగ్రహ మండపారాధన, అభిషేకాలు, జపాలు,గణపతి హోమం తదితర పూజలు నిర్వహించారు.అలాగే వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మూడు ఎకరాల దేవస్థానం ఖాళీ స్థలానికి బహిరంగ వేలం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం కు చెందిన మూడు ఎకరాల ఖాళీ స్థలానికి బుధవారం దేవాదాయ శాఖ ఉప కమిషనర్ గురు ప్రసాద్ పర్య వేక్షణలో ఈఓ వి ఎల్ ఎన్ రామానుజన్ వేలంపాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఓ వి ఎల్ ఎన్ రామానుజన్ మాట్లాడుతూ మూడు ఎకరాల ఖాళీ స్థలానికి 11 సంవత్స రాల లీజుకు వేలంపాట నిర్వహించామన్నారు. ఈ వేలం పాటలో ఐదు మంది ఒక్కొక్కరు రూ.5 లక్షల చొప్పున ధరావతు చెల్లించి పాల్గొన్నారన్నారు. ఇందులో వై శ్రీనివాసరావు సంవత్సరానికి ఒక ఎకరానికి ఆరు లక్షల అరవై వేల రూపాయల ప్రకారం అధికంగా వేలం పాడారన్నారు.

## పాఠశాలలో "నలుగురు"విద్యార్థులు.. ?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యసించేందుకు కనీసం 30 నుండి 40 మంది విద్యార్థుల వరకు ఉండాలి.కానీ 2024-2025విద్యా సంవత్సరానికి కేవలం ఏడు మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారు.అందులో కూడా ఏడు మంది పిల్లలకు గాను కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే హాజరవుతూ.. విద్యను అభ్యసిస్తున్నారు. మిగిలిన ముగ్గురు విద్యార్థులు పాఠశాలకు గైరు హాజరవుతున్నట్లు సమాచారం. ఆందులో ఒకటవ తరగతిలో ఒకరు, రెండువతరగతిలో ఇద్దరు, మూడవ తరగతలో విద్యార్థులు లేక పోవుడం గమనార్హం. దీంతో పాఠశాలలో ఏకోపాధ్యాయుడు నలుగురు విద్యార్థులకు విద్యా భోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నలుగురు విద్యార్థులు కూడా మధ్యాహ్న భోజనం వేళల్లో త్రాగడానికి నీళ్లు లేక పాఠశాలకు దూరంలో ఉన్న రోడ్డు పై ఉన్న



పాఠశాలలో ఏకోపాధ్యాయ దృశ్యం

చేతి పంపు బోరు వద్దకు వెళ్లి అక్కడ ప్లేట్లు కడుగుకొని ఆప్లేట్లలో నీరు తాగాల్సిన పరిస్థితిఏర్పడిందని అటు విద్యార్థులు. ఇటు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిస్థితి ఇంత దీనస్థితిలో ఉన్నా ..ఇటు విద్యాశాఖాధికారులు,పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ కానీ పాఠశాల వైపు కన్నెత్తి చూసినట్లు దాఖలాలు లేవని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్షలు వెచ్చించి అభివృద్ధి కోసం పాటు పడుతుంటే ఇలా పాఠశాలలు నిర్వీర్యం అవుతుంటే పట్టించు



త్రాగునీటి కోసం బోరింగ్ వద్దకు చేరిన విద్యార్థులు

కోనే నాధుడే కరువైతే..ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి పిల్లలు ,పాఠశాలకు పంపడానికి పిల్లల తల్లిదండ్రులు ఎలా ఆసక్తి చూపుతారని పలువురు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాఠశాల విద్య కమిటీ ఛైర్మెన్ పిల్లలు పాఠశాలలో చేరేలా కృషి చేయాలని అలాగే పాఠశాలకు వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి,పాఠశాల ఆవరణలోనే మంచినీటి మిని ట్యాంకులను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఆటంకం కలుగకుండా గోల్డ్ మైనింగ్ పనులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతంలో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ప్రారంభమైతే ఈ ప్రాంత ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే అనేక సమస్య లు వస్తాయని కొంత మంది దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టు ప్రారంభమైతే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఏమైనా రైతులు,ప్రజలకు నష్టం జరిగితే అప్పుడు మనమంతా కలిసి కట్టుగా వెళ్లి అలా జరుగకుండ నివారణ చర్యలు చేపట్టాలని నిలదీస్తామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు త్వరగా ప్రారంభమయ్యే విధంగా యాజమాన్యం చూడాలని ఆయన కోరారు. మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జొన్నగిరి గోల్డ్ మైనింగ్ వారు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, పారిశుద్ధ్యం,తాగునీటిసమస్యలను కంపెనీవారు పరిష్కరిస్తున్నారన్నారు. ప్రాజెక్టు కోసం లోతుగా డ్రిల్లింగ్ చేయడం వల్ల రైతులకు ఎక్కడైనా నష్టం జరిగితే వాటికి కంపెనీ వారే నష్ట పరిహారం చెల్లించాలని తెలిపారు. జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ దేశంలో ఇంతవరకు ఎక్కడ ప్రైవేటు సంస్థ బంగారు గనుల నిర్వహణ చేపట్టలేదని అయితే మన ప్రాంతంలో ఈ కంపెనీ వారు గోల్డ్ మైనింగ్ పనులు ప్రారంభించడం తమ ప్రాంతం చేసుకున్న అదృష్టమని వారన్నారు. ఈ సంస్థ వారు జొన్నగిరి గ్రామంలో విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎంపిపి ఎర్ర నాగప్ప మాట్లాడుతూ జొన్నగిరి గ్రామం మీద బంగారు గనుల ప్రాజెక్టుకు వెళుతున్న పైప్‌లైన్ ద్వారా జొన్నగిరి చెరువుకు నీరు ఇవ్వాలని తెలిపారు. సిపిఐ నాయకులు నబీరసూల్, సుల్తాన్,వెంకటేష్,సిపిఎం నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ బంగారం గనుల ప్రాజెక్టులో ఈ ప్రాంతానికి చెందిన వారిని ఉద్యోగులుగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉద్యోగులకు తగిన ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాలు అన్నింటిని ఈ ప్రాజెక్టులో పనిచేసే వారికి కల్పించాలన్నారు. అలాగే పలువురు రైతులు తమ భూములను ప్రాజెక్టుకి అమ్మడం జరిగిందని తమకు ఆ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించాలని తెలిపారు. అలాగే ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు పెంచడంతో పాటు భూగర్బ జలాలు పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్వచ్చంధ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ భరత్ నాయక్ మాట్లాడుతూ ఈ సభలో రైతులు, ప్రజా ప్రతినిధులు, ఎన్‌జీవోలు తెలిపిన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలో పంపుతామని తెలిపారు. అలాగే జీవ మైసూర్ సర్వీస్ (ఇండియా) ప్రై.లి మేనేజింగ్ డైరెక్టర్ హనుమాన్ ప్రసాదు, డైరెక్టర్లు మానస్ రంజన్ బిస్వాల్, జడ్ దేవినేష్,జనరల్ మేనేజర్, పబ్లిక్ రిలేషన్ రామ్మోహన్, సోమిరెడ్డిలు మాట్లాడుతూ జొన్నగిరి వద్ద 597.82హెక్టార్లలో జొన్నగిరి బంగారం గనుల ప్రాజెక్టు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రైతులు,ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండ చూసే బాధ్యత పూర్తిగా తమదేనని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ప్రతినిధులు పివి కిషోర్‌రెడ్డి,మునిస్వామి, తహశీల్దార్ రమాదేవి, విఆర్‌ఓలు నయోమి,కావీ రంగనాథ్,రాజేశ్వరి, రంగన్న,పంచాయతీ కార్యదర్శులు నారాయణస్వామి,రాజు నాయక్,కంపెనీ ప్రతినిధులు హరి కిరణ్,వేదానంద రెడ్డి,సురేంద్ర,జడ్‌పిటిసి పులికొండ నాయక్,సర్పంచ్ సలహాదారుడు హనుమంతు, నాయకులు పగిడిరాయి ప్రభాకర్‌రెడ్డి, ఉప్పర్లపల్లి ప్రభాకర్‌రెడ్డి,సురేంద్రనాథ్‌రెడ్డి, జిట్టా నాగేష్ యాదవ్, బొల్లవాని పల్లె శేఖర్‌రెడ్డి,నక్కల దామోదర్,డీలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ సిఐ పులి శేఖర్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎండి హనుమాన్ ప్రసాద్

## "నక్షా"తో భూములకు శాశ్వత రక్ష

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో ప్రభుత్వ,ప్రైవేటు భూములకు కేంద్ర ప్రభుత్వ 'జియోస్పెషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్' (ఎన్ఏకేఎస్ హెచ్ఎ-నక్షా) కార్యక్రమం శాశ్వత రక్షణ ఇస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్ రవీంద్రబాబు, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్,ఉమ్మడి ఏపి,తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త బిసి పరిదాలు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సచివాలయ అడ్మిన్,ప్లానింగ్, విఆర్‌ఓ కార్యదర్శులతో నక్షా కార్యక్రమ ప్రారంభోత్సవ సభను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత నక్షా కార్యక్రమ లక్ష్యం, అమలు ప్రక్రియ, పనితీరు, ఫలితాలు వంటి వివరాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా,డ్రోన్ ఫ్లైయింగ్ ఏజెన్సీ ప్రతినిధులు అవగాహన కల్పించి,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

అనంతరం నక్షా పోస్టర్లను ఆవిష్కరిం చారు. సమావేశ భవనం పై నుండి ఎమ్మెల్యే, కమీషనర్ డ్రోన్ ఫ్లైయింగ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్టంలో భూములకు సంబంధించి అనేక సమస్యలు సుదీర్ఘ కాలంగా అపరిష్కరితంగా ఉన్నాయని, నక్షా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయితే వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ముఖ్యంగా కల్లూరు అర్బన్ ప్రాంతంలో చాలా మంది ప్రజలు తమ వద్దకు వచ్చి ప్రతిరోజు విలువైన భూములకు సంబంధించి ఆక్రమణల గురించి ఫిర్యాదు చేస్తుంటారని అందుకు పరిష్కారం కష్టతరంగా మారిందన్నారు. న్యాయ స్థానాల్లో సైతం పెద్ద ఎత్తున ఈ సమస్యలు అపరిష్కరితంగా ఉన్నాయని ఈ సర్వే చిన్నపాటి సందుల్లో సైతం జరుగుతుందన్నారు. భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కలిగించే నక్షా పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు నగరాన్ని ఎంపిక చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. కమీషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా భూ రికార్డుల డిజిటలీకరణ కార్యక్రమం(డిఐఎల్ఆర్ఎంపి)లో భాగంగా నక్షా కార్యక్రమాన్ని రూపకల్పన చేసిందని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంతో పాటు భవిష్యత్తులో అటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నక్షా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ భూసర్వే వలన పౌరులకు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందని తద్వారా భూమి బదలాయింపు సమయంలో సందేహాలు,సమస్యలు లేకుండా జరుగుతాయన్నారు. నక్షా ప్రారంభ దశలో పైలెట్ ప్రాజెక్టుల్లో కర్నూలు ఎంపిక కావడం నగర ప్రజలు హర్షించదగ్గ విషయమని, వివాద రహిత శాశ్వతమైన ల్యాండ్ రికార్డు ఏర్పాటుకు నగర ప్రజలంతా సహకరించాలని కమీషనర్ కోరారు. సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నక్షా కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా దేశవ్యాప్తంగా 152పట్టణాలను ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7జిల్లాలు ఎంపిక చేశారన్నారు. పౌరులకు డిజిటల్ ప్లాట్‌ఫారంలలో సులువైన యాక్సెస్ తమ భూములను చూసుకోవచ్చని తెలిపారు. కేంద్ర,రాష్ట్రాల మధ్య ఖచ్చితమైన ఏకరూప వ్యవస్థ లేదని భూ యాజమాన్య వివాదాలు, దీర్ఘకాలిక చట్టపరమైన కేసులను పరిష్కరించడానికి నక్షా ఎంతగానో ఉపయోగపడుతుందని,భూ ఆక్రమణలకు ఇక వీలు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్,మార్వెల్ జియోస్పెషియల్ (డ్రోన్)ఏజెన్సీ వైస్ చైర్మన్ కె రవికుమార్,ఆర్ఓ జునైద్,సూపరింటెండెంట్ సుబ్బన్న,పట్టణ ప్రణాళిక సిబ్బంది అనంత వెంకటేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## రాష్ట్రంలో అటు అభివృద్ధిని.. ఇటు సంక్షేమాన్ని

# సమపాలనలో తీసుకెళ్తాం

– యువత క్రీడల్లోరాణించాలి

– రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి . జనార్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అటు అభివృద్ధికి ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని రోడ్లు భవనాలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర సందర్భంగా పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ, అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆలోచనతో అటు పోలవరం, ఇటు అమరావతి మౌళిక సదుపాయా లకు సంబంధించిన రోడ్ల మరమ్మత్తుల పనులు అన్నిటిలోను అభివృద్ధి పనులను పరుగులుపెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. యువత దురాలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ప్రొత్సహిం చేందుకుగాను పత్తికొండ ఎమ్మెల్యే గత 18రోజులుగా నిర్వహిస్తున్న పత్తికొండ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలను నియోజకవర్గస్థాయిలో నిర్వహించడంతో ఎమ్మెల్యేను అభినందించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏం చేయలేదని విమర్శించారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అటు సంక్షేమంతోపాటు ఇటు అభివృద్ధి పనులు కూఐడ పరుగులు పెట్టిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కె.ఈ శ్యాంకుమార్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాల్లో యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం వలన వారిలో ఉండే ప్రతిభ బయటకు వస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఇటువంటి ఆటలకార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ నారాయణరావు మాట్లాడుతూ, యువకుల్లో, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని ప్రొత్సహించే విధంగా సౌత్ ఇండియా స్థాయి క్రీకెట్ పోటీలు నిర్వహిం చడం అభినందించాల్సిన విషయమన్నారు. అనం తరం పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ టాస్ చేసి మంత్రి, ఎమ్మెల్యే, ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ మంత్రి కె.ఈ కృష్ణమూర్తి, జిల్లా నాయకులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ద్వారా బ్లడ్ అందుబాటులో ఉంచుతాం



రెడ్‌క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారికోసం త్వరలో రెడ్‌క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్‌లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్‌క్రాస్ బ్లడ్ స్టోరేజి సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు బ్లడ్ స్టోరేజి సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మారుతికుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్‌బాషా, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాంరెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుడి సన్నిధిలో ఎమ్మెల్యే కోట్ల దంపతుల పూజలు



కోట్ల దంపతులను శాలువతో సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కోత్తూరు గ్రామంలో వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి,ఆయన సతీమని, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎం రామకృష్ణ, అర్చకులు కృష్ణయ్యస్వామి, రోహిత్ శర్మ, సుబ్బయ్య స్వామిలు ఆలయ మర్యాదలతో కోట్ల దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వరస్వామి వార్లకు అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహింపజేశారు. అనంతరం ఆశీర్వద మండపం నందు కోట్ల దంపతులకు పూలమాలలు, శాలువలు, శేష వస్త్రంలతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించి, స్వామివార్ల ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్ఐ నరేంద్రనాథ్‌రెడ్డి, బేతంచెర్ల ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ రఫీ, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ వల్ల ఇబ్బందులు ఉంటే

# తమ దృష్టికి తీసుకురావాలి

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



సిఐను అడిగి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ అన్నారు. మంగళవారం దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్ టీజింగ్,ఆకతాయి పనులకు పాల్పడే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుం టుందన్నారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బం దులుంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చేలా అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈవ్ టీజింగ్‌ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్‌ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చామన్నారు. ఈవ్ టీజింగ్‌ను అరికట్టడం కోసం కళాశాల,పాఠశాలల వద్ద ప్రతిరోజు జిల్లావ్యాప్తంగా 36ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తించే విధంగా ఆదేశించామన్నారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచి 811మందిని ఇప్పటివరకు జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో,పాఠశాలలు,విద్యాసంస్థలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారని తెలిపారు. జిల్లా ఎస్పీతో పాటు దేవనకొండ సిఐ వంశీనాథ్,సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటలు వైద్య సేవలే.. సాయిరాం హాస్పిటల్ లక్ష్యం

- స్వస్థ గ్రూప్స్ ఆధ్వర్యంలో నేడు వైద్యశాల ప్రారంభం
- పేదల ఆరోగ్యమే పరిరక్షణగా ముందుకు
- అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందుబాటులో



**ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** స్వస్థ గ్రూప్స్ ఆధ్వర్యంలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ఎమ్మిగనూరు పట్టణంలో మొట్టమెదటి సారిగా సాయిరాం హాస్పిటల్‌ను అరంభిస్తున్నారు. అదునాతక పరికరాలతో ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ ప్రజలకు అన్ని వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వచ్చామని స్వస్థ మేనేజింగ్ గ్రూప్స్ అధినేతలు సూర్యతో ముచ్చటించారు. ఎమ్మిగనూరు వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదల ఆరోగ్యాన్ని పరిరక్షణగా సేవలు అందిస్తామంటూ ముందుకు వచ్చామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలతో కూడా పేదల ఆరోగ్యానికి భరోసాను అందించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న కార్పొరేట్ వైద్యశాలలకు అనుగుణంగా ఇక్కడ తక్కువ ధరల్లోనే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సేవలు అందిస్తాం అంటూన్నారు. ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల ప్రజలు వారి ఆరోగ్య పరిక్షల కోసం పట్టణ నడిబొడ్డులో ఉన్న వీవర్స్ కాలనీలోని సాయిరాం హాస్పిటల్‌ను సందర్శించి ఆరోగ్య రుగ్మతులకు పరిష్కారం చూపించుకునేందుకు ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా రాత్రి వేళ్లలో అన్ని అత్యవసర కేసులకు చికిత్స అందించడానికిగాను సాయిరాం హాస్పిటల్ ముందు ఉంటుందన్నారు. ఇక్కడ అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు మంచి గుర్తింపు పొందిన వైద్యులతో చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. స్వస్థ గ్రూప్స్‌వారు 24 గంటలు వైద్య సేదలు అందించడం కావున పట్టణ, గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద సూపర్ సిక్స్-సూపర్ ఫ్లాప్ ధాళి బజావో అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలాని భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నిద్రపోతున్న ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేపాలని ధాళి బజావో కార్యక్రమం ద్వార కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు ప్లేట్లు,గరిటలతో వాయిస్తూ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు కాశీ ంవలి, క్రాంతినాయుడు, లక్ష్మీ నారాయణ,ఐఎన్‌టియుసి జిల్లా అ,ధ్యక్షులు బతుకన్న ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్లేట్లు గరిటలతో నిరసన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఇమాంలకు, మౌజన్‌లకు రూ.45 కోట్లు విడుదల – మంత్రి ఎన్ఎండీ ఫరూక్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనార్టీలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలుకు చర్యలు చేపట్టుతూ మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 5 వేల మంది ఇమామ్‌లు, మౌజన్‌లకు లబ్ధి చేకూరుస్తూ గత ప్రభుత్వం విడుదల చేసిన గౌరవ వేతనంలను చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడంపై సీఎం నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు అన్ని చర్యలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హాయంలో ఒక పక్క చెల్లింపుల్లో జాప్యం, మరో పక్క నెలల తరబడి చెల్లింపులు నిలిపివేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇమాంలకు రూ. 45 కోట్లు విడుదల చేసి 6 నెలల జీతాల చెల్లింపుకు నిధులు విడుదల చేయడం సీఎం చంద్రబాబుకే చెల్లిందని అన్నారు. రాష్ట్రంలో రంజాన్ ఏర్పాట్లకు సంబంధించి కూడా ఉపవాస రోజుల్లో మసీదులు, దర్గాలు, ఈద్గాలలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.